సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, మే 07, 2024

డిజిటల్



రాముడిని మొక్కండి.. బీజేపీని తొక్కండి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు కార్నర్ మీటింగ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాముడిని మొక్కలని మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని తొక్కలని అన్నారు. పలుకు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్య క్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

\- తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల)

## రాముని మొక్కండి..

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్**

# బీజేపీని తొక్కండి!



# ప్రజ్వల్ రేవణ్ణను తక్షణమే అరెస్ట్ చేయాలి

కర్ణాటక హసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను తక్షణమే అరెస్ట్ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేదింపులకు పాల్పడినందున కఠినంగా శిక్షిం చాలన్నారు. ఈ ఆరోపణలపై సమగ్రమైన దర్యాప్తు చేసి బాధ్యులైన వారిని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజ్వల్ రేవణ్ణ ను దేశానికి రప్పించి విచారించి చర్య తీసుకో వాలని డిమాండ్ చేశారు. కార్యక్రంలో లత, జ్యోతి, భారతి, శోభా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..

ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆమెను ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు రోహిణి, జ్యోతి, గన్న శోభారెడ్డి, నాయకులు గంట ఆంజనేయులు గౌడ్, బుచ్చి లింగ్ సంతోష్ గౌడ్, గుర్రం రాములు, అంతేర్పుల గోపాల్ పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందాం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు కోసం సోమవారం రాజన్నపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వారందరు కూడా కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నమిలికొండ శ్రీనివాస్, ధ్యాప ఎల్లయ్య, నమిలికొండ నర్సయ్య, భూక్యా ప్రభు, దేవిలాల్, గోగూరి చెంద్రారెడ్డి, స్వామి, సత్యపాల్‌రెడ్డి, సంకూరి శంకర్, తిరుపతిగౌడ్, ధ్యాప మహేష్, రాజు, వెంకటేశం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీజేపీ ప్రచారం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలోని కిష్టంపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బండి సంజయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెందుపట్ల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నంది నరేష్, సాయి కిరణ్ నాయక్, దొంతి రాజేందర్, పారిపల్లి సంజీవరెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, మిర్యాలకర్ రవి, రామకృష్ణారెడ్డి, సత్యం రెడ్డి, దిటి నరసయ్య, మద్దుల సురేష్ రెడ్డి, సాదు సాయి రెడ్డి, ప్రశాంత్, నెవూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఎత్తోండ గ్రామంలో వన్నెల నాగయ్య అనే వ్యక్తి అనుమాన స్థితిలో మృతి చెందాడని మృతుడి తమ్ముడు సత్యం కోటగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందీప్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, అక్కపెల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో సోమవారం పార్టీ సిరిసిల్ల కార్యాలయంలో చేరారు. అక్కపెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంరెడ్డి ఆధ్వర్యంలో 20మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కేకే మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గుండారం గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ రాజు నాయక్, జజ్జరి నర్సయ్య పలువురు పార్టీల చేరారు. వారందరికీ కండువాలు కప్పి కేకే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దొమ్మాటి నర్సయ్య, లక్ష్మారెడ్డి, షేక్ గౌస్ బాయి, రామచందర్ నాయక్, దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# పదేళ్లు ఆత్మహత్యలు అనే మాట వినబడలే

- మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలైనయ్
- కాంగ్రెస్ వచ్చింది కరవు వచ్చింది
- కరెంట్ లేదు, ఆత్మహత్యలు మొదలైనయ్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్



**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** సిరిసిల్లలో పదేళ్ళు ఆత్మహత్యలు అనే మాట వినబడలే కానీ.. మళ్లీ ఇప్పుడు నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయి. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.కరెంట్ లేదు,ఆత్మహత్యలు మొదలైనయ్యాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని ఎస్ ఎస్ గార్డెన్ లో బూతు స్థాయి, కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరై మాట్లాడారు.. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు, కౌలు రౌతులకు పైసలిస్తా అని రేవంత్ రెడ్డి అన్నాడు. మహిళలకు రూ. 2500, ఇంట్లో పెద్ద మనుషులు ఇద్దరికీ 4 వేలు అని, తులం బంగారం, స్కూటీలని రేవంత్ రెడ్డి గారడి మాటలతో మాయ చేశాడే తప్ప చేసింది ఏమీ లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఐదు నెలల్లోనే ప్రజలందరికీ అన్ని విషయాలు అర్థమయ్యాయి. అన్ని వర్గాలు కోపంగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన అబద్దాలనే ఇంకా చెబుతున్నారు. ఆరు గ్యారంటీల్లో ఐదు పూర్తి చేసినట్లు ఇప్పటికీ రేవంత్ రెడ్డి బొంకుతున్నాడు. మహిళలకు రూ. 2500 వచ్చినయా? ఫించన్ 4 వేలు కాదు ఒక నెల 2 వేలు ఎగగొట్టిండు, రైతు భరోసా అంటూ అబద్దాలు చెబుతున్నాడు. రుణమాఫీకి ఊసరవెళ్లి రంగులు మార్చినట్లు తేదీలు మార్చుతుండు. ఎక్కడికి వెళ్లినా సరే ఈ 4 నెలల్లో రేవంత్ రెడ్డి చేస్తుంది.

దేవుడి మీద ఓట్లు... కేసీఆర్ మీద తిట్లు.. అయినా ఇక్కడ కాంగ్రెస్ తో కాదు బిజెపి తోనే మాకు పోటీ అని పేర్కొన్నారు.మోడీ 2014 లో ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిండు. అదే ఏడాది బీఆర్ఎస్ కూడా అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఏం పనులు చేసినవ్ అని అడిగితే కేటీఆర్ సాయంత్రం దాకా లెక్క చెబుతానన్నారు. రైతులు, నేతన్నలు, వృద్ధులకు చేసిన మంచి పనులు, అభివృద్ధి పనులు ఎన్నో చేసినం అని చెబుతానని, మరి బీజేపోళ్లకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పు అని బండి సంజయ్ ని నిలదీయండని ప్రజలను వేడుకున్నారు.
ఐదేళ్లలో సిరిసిల్లకు గానీ.., తంగళపల్లికి గానీ ఒక్క పనినైనా బండి సంజయ్ చేసిండా? అంటూ మండిపడ్డారు. చిన్న, చిన్న మనస్పర్థలు పక్కన పెట్టండి. కష్టపడి పనిచేస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తదని తెలియజేశారు. ఈనెల 10వ తారీఖు నాడు సిరిసిల్లకు కేసిఆర్ వస్తున్నాడని, ఘనంగా స్వాగతం పలుకుదామని నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస రాజు, వైస్ ఎంపీపీ జంగిడి అంజయ్య, సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, నేరెల్ల ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు యూత్ నాయకులు , మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## 'గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్' పేరిట సంచలన చార్జిషీట్ విడుదల చేసిన కాంగ్రెస్

**బీజేపీ ఎంపీ అరవింద్ పై నాలుగు ప్రశ్నలు**

### సంధించిన టీపీసీసీ ఎన్నారై సెల్

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** 2019లో మాయ మాటలతో గల్ఫ్ కార్మికుల ఓట్లు కొల్లగొట్టి నిజామాబాద్ ఎంపీగా గెలిచిన అరవింద్ గల్ఫ్ కార్మికును మోసం చేశాడని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. 'గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్' పేరిట టీపీసీసీ ఎన్నారై సెల్, గల్ఫ్ కాంగ్రెస్ నాయకులు సోమవారం గాంధీ భవన్ లో ఒక చార్జిషీట్ ను విడుదల చేశారు. మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, టీపీసీసీ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, కేరళ ప్రవాసి కాంగ్రెస్ నేత మునీర్ తో కలిసి ఎంపీ అరవింద్ పై చార్జిషీట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. చార్జిషీట్ లోని నాలుగు ప్రశ్నలకు జవాబు ఇవ్వకపోతే... ఈ పార్లమెంటు ఎన్నికల్లో అరవిందుకు గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే నైతిక అర్హత ఉండదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

**ఎంపీ అరవింద్ పై సంధించిన నాలుగు ప్రశ్నలు:**

2020 సెప్టెంబరు కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పొట్టగొడుతూ... కనీస వేతనాలు 30 నుండి 50 శాతం వరకు తగ్గిస్తూ సర్క్యులర్లు జారీ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కనీసం ఒక వినతిపత్రం కూడా ఇవ్వడం చేతకాని అసమర్థుడు అరవింద్.

'ప్రవాసి భారతీయ బీమా యోజన'లో సహజ మరణాన్ని చేర్చకుండా గల్ఫ్ కార్మికుల బతుకులతో బీజేపీ ప్రభుత్వం ఆడుకుంటే... అరవిందుడు కేంద్ర ప్రభుత్వంతో చర్చించకుండా తప్పించుకుంట తిరిగిన 'గల్ఫ్ ద్రోహి'

హైదరాబాద్‌లో సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ కూడా రాయడం చేతకాని అజ్ఞాని అరవింద్.

కరోనా కష్టకాలంలో... గల్ఫ్ దేశాల నుంచి ఇండియాకు వచ్చిన పేద కార్మికుల రక్తం పిండి రెండింతలు, మూడింతలు విమాన చార్జీలు వసూలు చేసింది. ఫ్రీగా రప్పించాల్సిన కేంద్రం.. అధిక చార్జీలు వసూలు చేయడాన్ని ప్రశ్నించలేని అరవింద్ ఎంపీ పదవికి అనర్హుడని దుయ్యబట్టారు.

## బీజేపీ ప్రచారం

**తెలంగాణ ప్రభ( కోటగిరి) :** జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బాన్సువాడ బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీ నారాయణ ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో నరేంద్ర మోదీ నాయకత్వం లోని బీజేపీ చేపట్టబోయే పనులకు సంబంధించిన మేనిఫెస్టోను ఉపాధి కూలీలకు వివరించారు. అనంతరం మండల బీజేపీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీబీ పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి, బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, ఏముల నవీన్, పుల్లెల మోహన్ రావు, మామిడి శ్రీనివాస్, హౌగిరి రావు దేశాయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పాపం మీది.. నెపం మాపైనా!

**కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి**

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** పాపం మీరు చేసి నెపం కాంగ్రెస్ పై వేస్తారా అంటూ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే.కే. మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ బిజెపి పార్టీలపై మండిపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో రైతులు, నేతన్నల పరిస్థితులకు పూర్తిగా గత ప్రభుత్వాలే కారణమని ఆరోపించారు. బతుకమ్మ చీరల బకాయిల వల్ల వస్త్ర పరిశ్రమ అతలాకుతలం అయ్యిందని కారణం మాజీ మంత్రి కేటీఆర్ అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 50 కోట్లు విడుదల చేసిందని మిగిలిన బకాయిలు ఎన్నికల తర్వాత విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని స్పష్టం చేశారు. 9, 11వ ప్యాకేజీలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించింది కేటీఆర్ అని మల్లన్న సాగర్, కొండం పోచంపల్లి సాగర్ లకు నీటిని తరలించకపోయే పనులు పూర్తిచేసి సిరిసిల్ల ప్రాంత రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇటీవల కేటీఆర్ జిల్లాల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మెడల వంచి సిరిసిల్ల ప్రజలు జిల్లా తెచ్చుకున్నారని ఆ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందున్నామని గుర్తు చేశారు. జిల్లాలు తొలగిస్తామంటూ కేటీఆర్ కు ఎవరు చెప్పారని ప్రశ్నించారు. బిజెపి నాయకులు బండి సంజయ్ నేత కార్మికుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారనీ ఒక్కసారి కూడా ఇటువైపు చూడనీ బండి సంజయ్ ఓట్ల రాజకీయం కోసం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం. నూలుపై జీఎస్టి విధించడమే కాకుండా టెక్స్ టైల్ పార్క్ వరంగల్ తరలిపోతుంటే బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు చూస్తూ ఊరుకున్నాయని అన్నారు. అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, వైద్య శివప్రసాద్, వెలుమల స్వరూప, గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పబ్బం గడుపుకోవడానికి దిగజారొద్దు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి సిరిసిల్ల జిల్లా మారుస్తారంటూ ప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు టోనీ అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా సాధన ఉద్యమంలో లేని కొందరు నాయకులు జిల్లా పోతుందంటూ మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతు పలికిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లాను ఎలా ఎత్తేస్తారన్నారు. ప్రజల్లో పలుచబడ్డ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. సమావేశంలో నాయకులు బైరినేని రాము, కంసాల మల్లేశం, పోకల సాయికుమార్, సోమిశెట్టి దశరథం, లింగంపల్లి మధుకర్ పాల్గొన్నారు.



# మెదక్ ఎంపీగా నీలం మధును గెలిపించాలి

**నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి**

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో సోమవారం నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని పలు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కలుస్తున్న ప్రజా పాలనలో పేదలందరికీ న్యాయం జరిగేలా మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. మాట ఇస్తే మాటపై నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మెదక్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి చేతి గుర్తుపై ఓటు వేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నాయకురాలు సుజాత సత్యం, ఆంజనేయులు, కర్రే కృష్ణ, రాజేందర్, కొన్నాల వెంకటేశం, కృష్ణయ్య, సత్యం, సందీప్, ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.





## ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శనలు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం కళ ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని గణేష్‌నగర్ వద్ద కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఆట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు పాల్గొన్నారు.

## వెలిశాలను గెలిపించుకోవాలి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలిశాల రాజేందర్ రావుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డి కోరారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత అంగడి బజార్ నుండి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు సాగిన ఎన్నికల ప్రచార ర్యాలీ, ఇంటింటి ప్రచారంలో కేకే మహేందర్‌రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు సమీప బంధువులు ప్రతిభ , రమాదేవి, రోహిణి, వనిత పాల్గొని ఇంటింటా తిరిగి ఓటర్లను స్వయంగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, పార్టీ కో ఆర్డినేటర్లు మాలోత్ రామచందర్ నాయక్, ప్రభీఫ్ రావు, సంపత్ రావు, ఎల్లారెడ్డిపేట మాజీ తాజా సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి, 200మంది మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్‌ను బొంద పెట్టాలే

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం జెడ్పీటీసీ చీటీ లక్ష్మణరావు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయినపల్లి వినోద్‌కు మారోను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి మన సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వర్స కృష్ణహరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అందె సుభాష్, నాయకులు పులి రమేష్ గౌడ్, నర్సయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రోడ్ షో

**పాల్గొన్న జ్యోత్స్నా శివారెడ్డి**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ కొలను హనుమంత్‌రెడ్డి నర్సారెడ్డి భూపతిరెడ్డితో కలిసి జ్యోత్స్నా శివారెడ్డి రోడ్ షో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కాంగ్రెస్ ఎంపీని గెలిపించండి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలకు వెళ్లి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమా ర్ షేట్కార్ గెలిపించాలని సీపీఐ పార్టీ నేతలు ప్ర చారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సీ పీఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు, మండల కార్యదర్శి ఏ విఠల్ గౌడ్ మాట్లాడుతూ... ఇండియా కూటమిలో సీపీఐ భాగస్వామిగా ఉన్నదన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలని వారు కోరారు. ప్రచారంలో నల్ల గంగాధ ర్, బుడాల రాములు, గంపల హనుమాన్లు, రాజు, అంజాగౌడ్, సున్నం భరత్ పాల్గొన్నారు.

## ఆలయంలో అన్నదానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని విట్టల్ రుక్మిణి ఆలయంలో సంత్ గోరా కుం భార్ మహారాజ్ వార్షికోత్సవం సందర్భంగా అన్న దానం చేశారు. అన్నదాన కార్యక్రమానికి మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఎంఏ హకీమ్ రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల హకీమ్‌కు కృతజ్ఞత తెలిపారు.

## ఉచిత క్రీడా శిక్షణ శిబిరం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట ) :** మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి క్రీడ (వాలీ బాల్) ఉచిత శిక్షణ శిబిరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మే 10 నుంచి జూన్ 10వ తేదీవరకు నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ శిక్షణ సాయంత్రం 5:30 నుండి 8:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల వారు కూస నరేష్ 9951476572, నాగుల సాయి ప్రసాద్ 9966843302 , గడ్డమీది ప్రశాంత్ 8374703718లో సంప్రదించాలని వారు సూచించారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ 8 బూత్ కేంద్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే పథకాలపై ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సమస్యలను తెలుసుకొని ఎలాంటి సమస్యలు ఉన్న ఎన్నికల అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని సోషల్ మీడియా కన్వీనర్ అభిషేక్ గ్రామస్తులకు భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.